# ECHO OF HIS CALL
# ప్రతిధ్వనించు పిలుపు
TELUGU

India's National Spiritual Newspaper

₹ 10/-

1969 TO 2029 DIAMOND JUBILEE REACHING NATIONS ECHO OF HIS CALL SINCE 1950

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXXI YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 MARCH No. 04


## THE HOLY BIBLE

Please memorize this portion

కీర్తనలు 4:1-8

1. నా నీతికి ఆధారమగు దేవా, నేను మొఱ్ఱపెట్టునప్పుడు నాకుత్తరమిమ్ము ఇరుకులో నాకు విశాలత కలుగజేసినవాడవు నీవే నన్ను కరుణించి నా ప్రార్థన అంగీకరించుము.
2. నరులారా, ఎంతకాలము నా గౌరవమును అవమానముగా మార్చెదరు? ఎంతకాలము వ్యర్థమైనదానిని ప్రేమించెదరు? ఎంతకాలము అబద్ధమైనదానిని వెదకెదరు?
3. యెహోవా తన భక్తులను తనకు ఏర్పరచుకొనుచున్నాడని తెలిసికొనుడి నేను యెహోవాకు మొఱ్ఱపెట్టగా ఆయన ఆలకించును.
4. భయమునొంది పాపము చేయకుడి మీరు పడకలమీద నుండగా మీ హృదయములలో ధ్యానము చేసికొని ఊరకుండుడి.
5. నీతియుక్తమైన బలులు అర్పించుచు యెహోవాను నమ్ముకొనుడి
6. -మాకు మేలు చూపువాడెవడని పలుకు-వారనేకులు యెహోవా, నీ సన్నిధికాంతి మామీద ప్రకాశింపజేయుము.
7. వారి ధాన్య ద్రాక్షారసములు విస్తరించినవాటి సంతోషముకంటె అధికమైన సంతోషము నీవు నా హృదయములో పుట్టించితివి.
8. యెహోవా, నెమ్మదితో పండుకొని నిద్రపోవుదును నేను ఒంటరిగా నుండినను నీవే నన్ను సంరక్షిత-ముగా నివసింపజేయుదువు.

# దేవుని సన్నిధిలో మీరు ఆశీర్వాదకరమైన సమాధానమును కలిగియుందురు

## YOU WILL HAVE BLESSED PEACE IN GOD'S PRESENCE!


సహోదరి. ఏంజెలిన్




ప్రతిధ్వనించు పిలుపు యొక్క విస్తరించబడిన కుటుంబమునకు మన ప్రభువైన యేసుక్రీస్తు అమూల్యమైన నామములో శుభములు! క్రీస్తునందు మీ ఆత్మ వర్థిల్లుచున్న ప్రకారముగా, అన్ని విషయములలో మీలో ప్రతి ఒక్కరు నిరంతరము అభివృద్ధి చెందాలనేదే ఆసక్తితో కూడిన నా ప్రార్థన.

ఈ నెలలో మనము అంతర్జాతీయ స్త్రీల దినోత్సవమును జరుపుకొను సందర్భముగా, నేను అద్భుతమైన స్త్రీ చదువరులందరికి నా హృదయపూర్వక శుభములు మరియు ఆశీర్వాదములను తెలియజేయుచున్నాను. మీరు చక్కని ఆరోగ్యము, నూతనపరచబడిన బలము మరియు సమృద్ధియైన కృపను అనుభవించుదురుగాక. తన వాక్యములో చెప్పబడిన రీతిగా మనము నిరంతరము జ్ఞానము కలిగిన స్త్రీలవలె ఉండుటకు దేవుడు మనకు సహాయము చేయాలి అనేది నా ప్రార్థన - వారి గృహమును కట్టుకొను స్త్రీలు, వారి కుటుంబములను పోషించుకొనువారు మరియు దేవుని ప్రేమను అక్కర కలిగియున్న లోకములో దీపములవలె ప్రకాశించువారు. జ్ఞానమునందు నడుచుకొనుచు, గౌరవము మరియు బలమును ధరించుకొను స్త్రీలుగా మరియు మనము చేయు ప్రతిదానియందు క్రీస్తు సౌందర్యమును ప్రతిబింబింప చేయు స్త్రీలుగా నడుచుకొందము.

### విశ్రాంతి వరము: మన జీవితములకై దేవుని ప్రణాళిక!

బహుముఖ ప్రజ్ఞతో స్త్రీల అద్భుతమైన సామర్థ్యాన్ని నేను ప్రతిబింబజేసినప్పుడు, నా ఆలోచనలు నా తల్లి మరియు నా అమ్మమ్మవైపుకి వెళ్లాయి-అలసిపోకుండ పనిచేసిన ఇద్దరు ప్రముఖ స్త్రీలు.


తరువాయి భాగము 3వ పేజీలో





ప్రతిధ్వనించు పిలుపు

క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

ప్రతిరోజు 2 నిమిషముల వర్తమానము

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇంగ్లీషు, హిందీ, తమిళము మరియు తెలుగునందు

మరియు

తమిళము మరియు ఇంగ్లీషు వర్తమానము మరియు ప్రార్థన

ఆదివారము ఉదయము 8:30 నిమిషములకు మరియు సాయంకాలము 6 గంటలకు

★ దయచేసి సబ్‌స్క్రైబ్ చేయండి మరియు షేర్ చేయండి ★

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## from your dearly beloved brother...





నీకొరకు నేను కనిపెట్టుచున్నాను
యథార్థతయు నిర్దోషత్వమును నన్ను సంరక్షించునుగాక.
- కీర్తన 25:21.

ప్రభువైన యేసుక్రీస్తునందు ప్రియమైన స్నేహితులారా,

ఈ 2026వ సంవత్సరములో మార్చి మాసములో ప్రవేశించుటకు దేవుడు కృపతో మమ్ములను బలపరచాడు. గడచిన మాసములు చాలా ఇబ్బందిగా మరియు సవాలు చేసేవిగా ఉన్నప్పటికీ, ఆయన కృప మాకు ఎప్పటికివి చాలినంతగా ఉన్నది-అది నిరంతరము ఉంటుంది.

సమర్పణ కలిగిన ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బందితో ప్రభువు మా పాఠశాలను ఆశీర్వదించాడు. మేము 2026 జనవరి 30వ తేదిన మా 28వ వార్షిక క్రీడా దినమును జరుపుకున్నాము.




సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల- క్రీడల దినము

డాక్టర్ ప్రేమ్‌చంద్ మా ముఖ్య అతిథి, దినమంతయు ఉత్తేజకరమైన క్రీడా చర్యలతో గడచినది. అనేకులైన తలిదండ్రులు మాతో కలిశారు, మా విద్యార్థులు అత్యుత్తమ తలాంతులను మరియు క్రమశిక్షణను కనపరచుచుండగా వారు ప్రోత్సహించారు.

మా దేశము మరియు ప్రపంచము కొరకు బాధ్యత కలిగిన పౌరులను తయారు చేయుటకు మమ్ములను బలపరచినందుకు మేము దేవునికి కృతజ్ఞులమైయున్నాము. మా విద్యార్థులు 2026 ఏప్రియల్ మాసములో జరుగబోవు ప్రభుత్వ పరీక్షలకొరకు ప్రస్తుతము సిద్ధపడుచున్నారు. మా గ్రామ అంగ్ల ఉన్నత పాఠశాలకొరకు (సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల) అత్యంత సమర్పణ కలిగిన ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది కొరకు మీ ప్రార్థనలను కోరుకొనుచున్నాము.



మా ప్రధాన సంఘ పురుషుల రిట్రీట్-జామువా వారియర్స్ టీమ్

### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. అది అవసరమైన గడియయై యున్నది.


HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.



EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858

E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org

YOUTUBE CHANNEL
Echo of His Call

జోషువా వారియర్స్ బ్యానర్‌క్రింద మా ప్రధాన సంఘములోని పురుషుల కొరకు అద్భుతమైన ఒక్కరోజు రిట్రీట్‌ను మేము నిర్వహించాము. 2026 జనవరి 26వ తేదిన ఉదయము 9 గంటలనుండి సాయంత్రము 5 గంటల వరకు 70 మంది సమర్పణ కలిగిన మనుష్యులు రిట్రీట్‌లో పాలుపంపులు పొందారు. ప్రభువు హాజరైన వారందరిమీద తన శక్తిని కుమ్మరించాడు, ప్రతి ఒక్కరు దేవుని హస్తపు తాకిడిని అనుభవించారు.

ప్రభువు ముఖ్య అతిథులను కూడ గొప్పగా ఆశీర్వదించాడు, మరియు పాల్గొందినవారు నూతనపరచబడిన దర్శనముతో మరియు సమర్పణతో సువార్తతో భారతదేశమును చేరుటకు తిరిగివెళ్లారు.

అదే విధముగా అతి త్వరలో కుటుంబ శిబిరమును నిర్వహించుటకు మేము ప్రణాళికను రచించుచున్నాము. దయచేసి సరియైన సమయము, స్థలము మరియు విషయ నిపుణుల విషయములో దేవుని నడుపుదల కొరకు ప్రార్థించుము.

## మా ఇతర పరిచర్యలు

మా పరిచర్యలన్నిటిలో ప్రభువు నిరంతరము కృప చూపుచున్నాడు, నెహెమ్యా బైబిల్ కళాశాలలు మరియు మా మాస ప్రచురణలలో కూడ.

నెహెమ్యా బైబిల్ కళాశాలల తరువాయి గ్రాడ్యుయేషన్ కార్యక్రమము 2026 జూలై 04న నిర్ణయించబడము జరిగినది. వచ్చే అకాడమిక్ సంవత్సరమునకుగాను జూన్ మొదటి వారములో తరగతులు ప్రారంభమవును. మా కళాశాలలకు సమర్పణ కలిగిన నూతన విద్యార్థులు ప్రభువు అనుగ్రహించులాగున దయచేసి ప్రార్థించండి. మేము క్రింది కోర్సులను అందించుచున్నాము.

డిప్లొమా ఇన్ థియాలజీ (Dip.Th)

బ్యాచ్‌లర్ ఆఫ్ థియాలజీ (B.Th)

ఈ కార్యక్రమములు తమిళ్, ఆంగ్లము మరియు హిందీ భాషలలో అందుబాటులో ఉన్నాయి. మేము మా సమర్పణ కలిగిన ఉద్యోగస్థులు మరియు పరిపాలన సిబ్బంది కొరకు ప్రార్థన చేయుమని మిమ్ములను వేడుకొనుచున్నాము.

మిషనేపిల్లలలో ఉన్న మా పనివారి కొరకు మరియు పరిపాలన విభాగముల కొరకు మేము దేవునికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము.

మేము మీ కొరకు నిరంతరము ప్రార్థించుచున్నాము, మరియు మా పరిచర్యల కొరకు మీ ప్రార్థనలు మరియు సహకారమును వేడుకొనుచున్నాము.

దేవుని కృప మీ అందరితోకూడ ఉండునుగాక.

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్,

E.mail : sam@echoofhiscall.org

1వ పేజి తరువాయి భాగము

వారి కుటుంబములకు మరియు నా తండ్రి పరిచర్యకు సహకరించుటకు విరామము లేకుండ పనిచేశారు. వారి సమర్పణ లోతైన గ్రహింపునకు నన్ను నడిపించినది. విశ్రాంతి అనునది నిజముగా ఎంత ప్రాముఖ్యమైనది.

నేను ప్రాముఖ్యముగా స్త్రీలగురించి మాట్లాడుచున్నప్పటికీ, పురుషులు కూడ విశ్రాంతి అనే భావన విషయములో పోరాడుచున్నారు. వారు పని మరియు ఇంటి బాధ్యతలను మోసవిస్తా తమ కుటుంబాలను పోషించడానికి శ్రద్ధగా పనిచేస్తారు. ఈ రోజు వేగ ప్రపంచ ప్రయాణములో, విశ్రాంతి అనునది ఎవరు అనుభవించలేని విలాసవంతమైనదిగా కనిపిస్తుంది. మా పిల్లలు కూడ ఇబ్బంది పడుతున్నారు-పాఠశాల పని, అదనపు తరగతులు మరియు నిరంతర పరీక్షలు అనుపాటితో భారమునకు గురియగుచున్నారు.

అయినప్పటికీ లేఖనము లోతైన సత్యమును బయలుపరచుచున్నది. ఆరు రోజుల సృష్టి తరువాత, దేవుడు ఏడవ దినమున విశ్రమించాడు (ఆదికాండము 2:2). సృష్టికర్త విశ్రాంతి తీసుకొనడానికి ఎన్నుకొన్నప్పుడు, మనకు ఎంత అవసరము ఉన్నది? అయినప్పటికీ, మనలో చాలామంది రోజులో తగినంత గంటలు లేవని భావిస్తున్నారు. ఇల్లు, పని మరియు పరిచర్య కూడ కనికరము చూపని అనుభూతిని ఇవ్వవచ్చును. ప్రజలు ఈ విధముగా చెప్పుట నేను తరచుగా వింటు ఉంటాను, దేవుడు విశ్రాంతి తీసుకోవడము అనేది చాలా సులువు-ఆయన దేవుడు! నా పని ఎప్పటికిని ముగించబడదు. అటువంటి భావన అనునది గ్రహించదగినదైనప్పటికీ, మనము దీనిని జ్ఞాపకము ఉంచుకోవాలి. మన మానవ జీవితములో భాగముగా దేవుడు విశ్రాంతిని రూపకల్పన చేశాడు.

అధిక సమయము పనిచేయుడమువలన, మనము దేవుని రూపకల్పన నుండి తొలగిపోవుచున్నాము. నేడు, మనము నిద్రను త్యాగము చేయుచున్నాము, భోజనమును సరిగ్గా తినుట లేదు, మరియు మనకుగా మనము చిందర వందరగా పరుగెత్తు చున్నాము-తలలేని కోళ్లలా-జీవిత డిమాండ్లతో మనకంగా మనము కొనసాగడానికి ప్రయత్నిస్తున్నాము. అయితే దేవుని వాక్యము తన కృప యొక్క లయకు మనలను వెనక్కి పిలుస్తున్నది, విశ్రాంతి అనునది సోమరితనము కాదు, ఇది విధేయత. ఇది ఈ విధముగా చెప్పే విశ్వాసము కార్యము, ప్రభువా, నేను పనిని నిలిపివేసిన సమయములో కూడ మీరు సమస్తమును నియంత్రణలో ఉంచుకొని యున్నారని విశ్వసించుచున్నాను.

విశ్రాంతిని గురించి బైబిల్ ఏమని సెల-విచ్చుచున్నదో మనము అన్వేషిద్దాము మరియు ఎందుకు మనము అనేకసార్లు దానిని కౌగలించుకోవడానికి పోరాడుచున్నాము. మనము ఆగి, ఊపిరి పీల్చుకుని, ఆయన సన్నిధిలో తిరిగి ఉత్తేజము పొందడము నేర్చుకుందాము. ఆయనయందు మనము మన ప్రాణములకు నిజమైన విశ్రాంతిని కనుగొంటాము (మత్తయి 11:28).




## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయుటానికి సహాయపడుతుంది!

మా చిరునామా :

ప్రతిధ్వనించు పిలుపు

10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, పేపాక్, చెన్నై- 600 005, ఇండియా

సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

# విశ్రాంతి యొక్క శక్తి!

## 1. మన జీవితములకు విశ్రాంతి అనునది దేవుని యొక్క లయ!

దేవుడు తాను చేసిన తన పని యేడవ దినములోగా సంపూర్తిచేసి, తాను చేసిన తన పనియంతటినుండి యేడవ దినమున విశ్రమించెను కాబట్టి దేవుడు ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను.... ఆదికాండము 2:2-3.

దేవుడు విశ్రాంతిదినమును ఒక వరముగా సృజించాడు. విశ్రాంతి అనునది ఆరాధించు క్రియ- ఆయన దగ్గరకు వచ్చు పవిత్రమైన సమయము, ఆయన మాటను చదువుట, ధ్యానించుట, ప్రార్థించుట మరియు ఆయన సన్నిధిని ఆనందించుట. మనము ఆయన యందు విశ్రాంతి తీసుకొన్నప్పుడు, మనము శారీరకముగా, మానసికముగా, ఉద్వేగపూరితముగా మరియు ఆత్మ సంబంధముగా నూతనపరచబడుచున్నాము.

మనము విశ్రాంతిని నిర్లక్ష్యము చేసినట్లయితే, అలసిపోవుట అనేది తప్పించుటకు వీలుకానిదిగా మారును. దేవుడు విశ్రాంతిని ఏర్పాటుచేశాడు ఎలయనగా ఆయన అలసిపోయిన కారణము చేత కాదు అంయితే మనము అనుసరించుటకు ఒక లయను ఏర్పాటుచేయుటకు. విశ్రాంతి ఐచ్ఛికము కాదు, అది జీవితమునకు దేవుడు రూపించిన ప్రణాళిక.

## 2. విశ్రాంతి అంటే కేవలము కోలుకోవడము కాదు, సిద్ధపడుట!

విశ్రాంతి ఎప్పుడైతే నిర్లక్ష్యమునకు గురిఅవుతుందో, అప్పుడు అది మరుకైన అభ్యాసం కాకుండా అలసట నుండి కోలుకోవడానికి ఒక తీరని ప్రయత్నముగా మారుతుంది. యేసుక్రీస్తువారు ఈ సూత్రమును స్పష్టముగా అర్థము చేసుకున్నారు. పరిచర్య తీవ్రాంత్ర-చేత తాను భారమునకు గురికాకమునుపే ప్రార్థించుటకు యేసుక్రీస్తు ఏకాంత ప్రదేశములకు తరచుగా వెళ్లేవారు:

ఆయన తెల్లవారకమునే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్య ప్రదేశమునకు వెళ్లి, అక్కడ ప్రార్థన చేయుచుండెను మార్కు 1:35.

ఆయన ప్రార్థన చేయుటకు అరణ్యములోనికి వెళ్లుచుండెను లూకా 5:16.

తండ్రితో యేసుక్రీస్తుయొక్క సమయము ఉద్దేశపూర్వకమైనది మరియు మరుకైనది. క్రమముగా దేవునితో సహవాసము కలిగియున్నట్లయితే ఆత్మసంబంధముగా బలపడగలమని ఆయన ఎరుగును.

## శక్తిని కోల్పోవడము: విశ్రాంతిని నిర్లక్ష్యము చేయుటయొక్క ఖరీదు!

విశ్రాంతి తీసుకోకపోవడము శక్తి కోల్పోయేటట్లు చేస్తుంది-ఈ రోజు మనలో అనేకులు ఎదుర్కొనుచున్న శ్రమ. దేవుని విశ్రాంతి యొక్క లయను మనము ఎప్పుడైతే నిర్లక్ష్యము చేస్తామో, మనము శారీరకముగా, ఉద్వేగపూరితముగా మరియు ఆత్మసంబంధముగా ఎండిపోతాము. మరియు మనము శక్తిని కోల్పోయినప్పుడు, దేవుని రాజ్యములో ప్రభావవంతముగా సేవచేయలేము.

విశ్రాంతి అనునది స్వార్థముతో కూడుకొనినది కాదు, అది మన జీవితము యొక్క గృహనిర్వాహకత్వము మరియు దేవుడు మనకు అప్పగించినదానిని పిలవడము. శక్తిని కోల్పోవడము అనేది రాత్రికి రాత్రియే జరుగదు -తప్పుడు ప్రాధాన్యతలకు, తప్పుడు గుర్తింపునకు మరియు తప్పుడు సమాజమునకు మన జీవితములమీద అధికారము ఇచ్చినట్లయితే అది లోపలికి నెమ్మదిగా ప్రాకుతుంది. ఈ విషయములను మనము పరీక్షిద్దాము మరియు నూతనపరచబడుటకొరకు దేవుడు రూపించిన ప్రణాళికకు తిరిగివెళ్లుటకు దేవుడు మనలను ఎంత ప్రేమతో పిలుచుచున్నారో చూతుము.

## 1. తప్పుడు ప్రాధాన్యతలు!

మనము చేసేదాని కంటే ఎక్కువైన దానిని తీసుకొనినప్పుడు తరచుగా శక్తిని కోల్పోవడము అనేది ప్రారంభమగును. మనము ప్రతిదానికి అవును అని చెప్పుదుము ఎలయనగా ప్రతిది మనకు ప్రాధాన్యతగా కనిపిస్తుంది. ఏదిఏమైనా, ప్రాధాన్యత విషయములో జ్ఞానము మనకు నేర్పిస్తుంది. కాదు అని చెప్పుటకు నేర్చుకోవడము స్వార్థము కాదు- ఇది అవసరము.

సమతుల్యత కొరకు అక్కఱను యేసుక్రీస్తు కూడ గుర్తించినారు:

అప్పుడాయన- మీరేకాంతముగా అరణ్య ప్రదేశమునకు వచ్చి, కొంచెముసేపు అలసట తీర్చుకొనుడని చెప్పెను, ఏలయనగా అనేకులు వచ్చుచు పోవుచు నుండినందున, భోజనము చేయుటకైనను వారికి అవకాశము లేకపోయెను. మార్కు 6:31.

లూకా సువార్త 10వ అధ్యాయములో, యేసుక్రీస్తు మార్తా మరియు మరియ గృహమును దర్శించుటను మనము చూస్తాము. మార్తా ఆయనను ఇంటిలోనికి చేర్చుకున్నది, మరియు ఆయన అనుచరులను కూడ మరియు తన ఇంటికి వచ్చిన అతిథుల విషయమై తీరిక లేకుండ ఉన్న విషయమును మనము అర్థము చేసుకొనగలము. నమ్మకముగా సేవచేయువారికొరకు మనము దేవునికి కృతజ్ఞతలు చెల్లించాలి - సంఘములో మన ఆతిథ్యము ఇచ్చు దీవెనలవలె. అయినప్పటికి మార్తా భారము కలిగి పరధ్యానురాలైనది, మరియ యేసు పాదముల యొద్ద కూర్చొని ఆయన బోధ వినుటకు ఎన్నుకున్నది.

మార్త అవును అని చెప్పినది, అంయితే ప్రస్తుతము తన పనుల భారమువలన ఇబ్బంది పడుచున్నది. మనలో ఎంత మంది మంచి ఉద్దేశములతో అవును అని చెబుతాము, తరువాత ఒత్తిడికి గురియై అలసిపోతాము.

యేసుక్రీస్తువారు మృదువుగా ఆమెను సరిచేయుటకు క్రింది విధముగా చెప్పారు:

అందుకు ప్రభువు - మార్తా, మార్తా, నీవనేకమైన పనులను గూర్చి విచారముకలిగి తొందరపడుచున్నావు గాని అవసరమైనది ఒక్కటే

తరువాయి భాగము 8వ పేజిలో

**Statement about ownership and other particulars about the Newspaper Echo of His Call (Telugu) - Form IV**
**(See Rule 8)**

1. Place of Publication : **New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai - 600 005.**
2. Periodicity : **Monthly**
3. Printer, Editor, Owner & Publisher : **S. Sam Selva Raj** (Same Address)
4. Nationality : **Indian**

I, **S. Sam Selva Raj** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**March 2026** **S. Sam Selva Raj.**

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## మార్చి 19 2026 నుండి 2026 ఏప్రిల్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

మార్చి 19. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, సువార్త భాగస్వాములు మరియు మనవిచేసుకొను భాగస్వాములు అదే విధముగా వారి కుటుంబములమీద దేవుని ఆశీర్వాదములనుబట్టి.

మార్చి 20. జనవరి 24వ తేదిన మా నెహెమ్యా బైబిల్ కళాశాలల విద్యార్థుల కొరకు మహాబలిపురములో నిర్వహించిన ప్రత్యేక సమావేశముమీద ఆయన కృప ఆశీర్వాదము ఉండునుగాక.

మార్చి 21. మా ఉపసంపాదకులందరు మరియు వారి కుటుంబములమీద దేవుని ఆశీర్వాదములనుబట్టి

మార్చి 22. యౌవన మరియు కిడ్ కేర్ పరిచర్యకొరకు గ్లోబల్ విజన్‌మీద దేవుని నిరంతర అనుగ్రహమును బట్టి

మార్చి 23. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు, ప్రత్యేకముగా సమర్పణ కలిగిన క్రైస్తవ ఉపాధ్యాయులు మరియు సమర్పణ కలిగిన ప్రిన్సిపాల్‌ను అనుగ్రహించుటలో దేవుని ఆశీర్వాద-ములనుబట్టి

మార్చి 24. మా మిషన్ పనివారి స్థిరమైన సమర్పణను బట్టి

మార్చి 25. మా రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములమీద దేవుని ఆశీర్వాదములనుబట్టి.

మార్చి 26. మా సీనియర్ పాస్టర్ పలురకములైన పరిచర్యల ద్వారా సువార్తను వ్యాపింపచేయుటలో నమ్మకమైన సమర్పణనుబట్టి

మార్చి 27. సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును ప్రతి అంధకార సంబంధమైన అధికారమునుండి క్షేమముగా ఉంచుటలో దేవుని కాపుదలను బట్టి.

మార్చి 28. మా బైబిల్‌కోర్ ( బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు) మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులమీద దేవుని ఆశీర్వాదములనుబట్టి

మార్చి 29. రాజకీయ మరియు మతపరమైన వ్యతిరేకతల మధ్యలో మా క్రైస్తవ పరిచర్యలు అభివృద్ధి చెందుతు బలపరచబడుచున్నాయి.

మార్చి 30. 1969వ సంవత్సరమునుండి నమ్మకముగా నిర్వహించబడుచున్న మాసపత్రిక పరిచర్య విషయములో మా నిరంతర సమర్పణమీద దేవుని నిరంతర అనుగ్రహమునుబట్టి

మార్చి 31. మా సంఘములో అభిషేకించబడిన నూతన విశ్వాసులు ప్రవేశించారు మరియు వారు విశ్వాసములో మరియు జ్ఞానములో నిరంతరము అభివృద్ధి చెందుటలో దేవుని అనుగ్రహమును బట్టి.

ఏప్రిల్ 01. గత నెలలో మా అక్కఱలన్నిటిని తీర్చుటలో ఆయన కృపచూపి-నందుకు.

ఏప్రిల్ 02. మా నెహెమ్యా బైబిల్ కళాశాలలమీద దేవుని ఆశీర్వాదములనుబట్టి

ఏప్రిల్ 03. జనవరి 26వ తేదిన మా ప్రధాన మరియు శాఖ సంఘసభ్యులకు మహాబలిపురములో నిర్వహించిన జామునా వారియొక్క ప్రత్యేక పురుషుల మీటింగ్ మీద దేవుని ఆశీర్వాదములనుబట్టి.

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

ఏప్రిల్ 04. ప్రత్యేకముగా యుద్ధ భయములు మరియు భూమిమీద విశ్రాంతిలేని పరిస్థితులపై దైవిక కాపుదల కొరకు మరియు సమాధానము మరియు స్థిరత్వము కొరకు

ఏప్రిల్ 05. అందరి ఆశీర్వాదము మరియు ప్రయోజనముకొరకు, ప్రతి సాధ్యమైన మార్గము మరియు పరిమాణములో మా పరిచర్యలు విస్తరించులాగున

ఏప్రిల్ 06. భూమిమీద దేవుని రాజ్యమును కట్టుటకు ఆయన మాకు అనేక దర్శనములు ఇవ్వునట్లు

ఏప్రిల్ 07. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు, మరియు ప్రపంచమంతట ఉన్న ప్రభుత్వ అధికారులందరు వారి దేశములను వారు నడిపించుచు-న్నందున వారికి కావలసిన జ్ఞానము మరియు దైవిక నడిపింపును బట్టి

ఏప్రియల్ 08. మా సహకారులు, శ్రేయోభిలాషులు, మరియు స్నేహితులు అను మెండలగువారు వారి ప్రార్థనలు మరియు ఆర్థిక సహకారము ద్వారా మా పరిచర్యలను ఎత్తిపట్టుకొనువారిమీద దేవుని ఆశీర్వాదములు మరియు బలమును బట్టి.

ఏప్రియల్ 09. వైరల్ జ్వరమునుండి మరియు క్రొత్తగా వస్తున్న అంటువ్యాధుల నుండి ప్రజలు కాపుదల పొందునట్లు.

ఏప్రిల్ 10. 2026-2027వ అకాడమిక్ సంవత్సరమునకుగాను సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు నూతన విద్యార్థుల ప్రవేశము సఫలత విషయములో

ఏప్రిల్ 11. లోకమంతట ఉన్న యౌవనస్థులు మరియు పిల్లలు యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా అంగీకరించునట్లు.

ఏప్రిల్ 12. ప్రజాళిక మరియు అన్ని రంగములలో ప్రతి దేశమునందు ఐక్యత, అభివృద్ధి మరియు సమాధానము నిలిచియుండునట్లు

ఏప్రిల్ 13. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, సువార్త భాగస్వాములు, మనవిచేసుకొను భాగస్వాములు మరియు వారి కుటుంబములమీద దేవుని కనికరము కొరకు.

ఏప్రిల్ 14. మా సీనియర్ పాస్టర్, రెవరెండ్. యస్. శ్యామ్ సెల్వ రాజ్, మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి కాపాడునట్లు మరియు క్షేమము కొరకు

ఏప్రిల్ 15. 2026-2027వ అకాడమిక్ సంవత్సరమునకుగాను మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలలోనికి అర్హత కలిగిన విద్యార్థులు ప్రవేశించునట్లు.

ఏప్రిల్ 16. మా పరిచర్యయొక్క ఆర్థిక అక్కఱన్నియు తీర్చబడునట్లు

ఏప్రిల్ 17. ఆర్థిక మాంద్యమునకు ముగింపు వచ్చునట్లుగా మరియు దానివలన ఇబ్బంది పడుచున్న వారందరు విడుదల పొందునట్లు.

ఏప్రిల్ 18. ప్రజలమీద దేవుని కృప, ఆదరణ మరొకసారి కుమ్మరింపబడునట్లు.

## క్రైస్తవులు లేకుంటే- ప్రపంచమే లేదు

ఆవిష్కర్తలు.

| | |
|---|---|
| బైస్కిల్ | మ్యాక్‌మిలన్ |
| బైక్ | జె. డైలర్. |
| ఆటో | జోనాథన్ స్కోబి |
| కారు | కార్ల్ బెంజ్ |
| మోటార్‌కారు | ఆస్టిన్ |
| జీపు | డబ్లు. ఎల్. జెడ్సన్ |
| బస్సు | గోల్డ్‌వాన్ |
| విమానము | రైట్ సహోదరులు |
| రైలు | రిచర్డ్ ట్రెవిటిక్ |
| ట్రాక్టర్ | జాన్ ఫ్రొలిక్ |
| జెసిబి | జోసఫ్ సి బామ్‌ఫోర్డ్ |
| బ్యాటరీ | ఎ. వోల్ట్ |
| ఎలెక్ట్రిక్ | బెంజమిన్ ఫ్రాంక్లిన్ |
| బల్బు | థామస్ ఎ ఎడిసన్ |
| డైనమో | యమ్ ఫరాడే |
| గ్యాస్ ఇంజిన్ | డైమియర్ |
| డీజిల్ ఇంజిన్ | ఆర్ డీజిల్ |
| వెల్డర్ | ఎలిస్ థామ్సన్ |
| రైల్వే ఇంజిన్ | స్టీఫెన్ సన్ |
| యల్ పి జి గ్యాస్ | డాక్టర్. వాల్టర్ తియస్ |
| మైక్ | హోరెస్ షార్ట్ |
| కలము | లూయిస్ వేటర్‌మ్యాన్ |
| బరన్‌బాక్స్ | హెచ్ డబ్లు సులె |
| అగ్గిపెట్టె | జాన్‌వాకర్ |
| కెమెరా | జాన్ కార్బెట్ |
| డిజిటల్ కెమెరా | స్టీవాన్ |
| రేజర్ | కింగ్స్ జె గిల్లెట్ |
| రబ్బరు | సి గుడ్ ఇయర్ |
| రిఫ్రిజిరేటర్ | జేమ్స్ హ్యారిసన్, అలెగ్జాండర్ కిస్లిన్ |
| సేఫ్టీ పిన్ | వాల్టర్ హంట్ |
| కుట్టు యంత్రము | బర్తెలోమయి టిమోనిన్ |
| లెన్స్ | వెనిస్ (విస్సి) |
| కంటి అద్దాలు | సాల్విన్ డి ఎ. |
| టివి | బైర్డ్. జాన్ లోగి |
| ఫోన్ | గ్రాహంబెల్ ఎ |
| కంప్యూటర్ | చార్ల్స్ బాబెజ్ |
| మొబైల్ | మార్టిన్ కూపర్ |
| యస్ డి కార్డ్ | రోల్డ్ మొరెనో |
| పెయింట్స్ | హాలివార్ |
| స్టీల్ | హెన్రీ బెస్మర్ |
| సిమెంట్ | జోసఫ్ అస్పాడిన్ |
| టైల్స్ | జర్మన్ మిషనరీలు |
| టాయిలెట్ | థామస్ క్రాపర్ |
| ప్యాంట్ | జార్జ్ బ్రెయోన్ |
| అంగీ | బెయోన్స్ |
| జీన్‌ప్యాంటు | జాకోబ్ డేవిస్ |
| బ్రా | మేరి టుకోక్ |
| క్రికెట్ | డబ్లు జె గ్రేస్ |
| వాలీబాల్ | మోర్గాన్ విల్యమ్ |
| ఫుట్‌బాల్ | రాబర్ట్ కవె |
| పెన్సిలిన్ | ఎ. ఫ్లెమింగ్ |
| ప్లాస్టిక్ సర్జరీ | ఆర్చిబాల్డ్. హెక్టర్ యమ్ |
| పోలియో | జోనాస్ సాక్ |
| స్మాల్‌ఫాక్స్ | ఎడ్వర్డ్ జెన్నర్ |
| ఎక్స్‌రే | విల్‌హెల్మ్ రంజెన్ |
| ఇన్సులిన్ | ఫ్రెడరిక్ బాంటిగ్, చార్లెస్ హెచ్ బెస్ట్ |
| క్వినైన్ | పియ్యోర జోసఫ్ |
| స్టెంట్ హార్ట్ | జూలియో పాల్మజ్ |
| ప్లాస్టర్ | పాల్ బెయెర్స్‌డార్ఫ్ |
| అనెస్తెటిక్ | విల్లియమ్ మార్టన్ |
| ఆన్‌థ్రాక్స్ | లూయిస్ పాస్టర్ |
| ఆంటిసెప్టిక్ | జోసఫ్ లిస్టెన్ |
| కృత్రిమ గుండె | డెంటోన్ కూలి |
| కృత్రిమ తుంటి ఎముక | జాన్ చార్లీ |
| చర్మము | జాన్ ఎఫ్. లాయన్నిస్ |
| గర్భమును నియంత్రించు మాత్రలు | గ్రెగరీ పిన్కస్, మిన్ చుచ్ |
| రక్తమార్పిడి | థామస్ బ్లాండెల్ |
| కాంటాక్ట్ లెన్స్ | అడాల్ఫ్ ఫిక్ |
| దగ్గు మందు | జేమ్స్ స్మిత్ |
| సిరెంజ్ | కోలిన్ ముర్డోక్ |

క్రైస్తవ్యము ప్రపంచమునకు ఏమి చేసింది అని అడిగే ఇతర సమాజమువారికి స్పందనగా ఈ పోస్టును వ్రాయడము జరిగినది. ప్రతి ఒక్కరు ఎవరు చేసేవారు మరియు ఎవరు చేయనివారు అని గుర్తించాలి.

ప్రపంచములో ఏకవ్యక్తియైన క్రీస్తు శక్తిని చూచుటకు ప్రతి నేత్రము తెరువబడునుగాక.

*************

NEHEMIAH BIBLE COLLEGES,
Rush for admission!
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Diploma in Theology &
Bachelor of Theology
Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Qualification :
10th Standard & above
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
Recognised by
International Christian Leaders &
Senior Pastors for the past 56 years

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హిందీ
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హిందీ, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. శాఖ సంఘములు : పంతోషపురము, బాలాజీనగర్ మరియు వేలచెరి
7. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
8. శిక్షణ కార్యక్రమములు
9. క్రూసేడులు
10. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
11. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
12. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ అంగ్ల ఉన్నత పాఠశాల
13. సండేస్కూల్స్ (వేపరి) : ఆదివారము ఉదయము 10 : 30 గంటలకు
(వేలచెరి, బాలాజీనగర్ మరియు పంతోషపురము) : ఆదివారము మధ్యాహ్నము 3 : 00 గంటలకు
14. తెల్లవారుజామున కార్యక్రమము : ఆదివారము ఉదయము 5 : 30 గంటలకు
15. ప్రారంభ ప్రార్థన : ఆదివారము ఉదయము 8 గంటలకు
16. తమిళ్ కార్యక్రమము : ఆదివారము ఉదయము 8 : 30 గంటలకు
17. యౌవనుల మీటింగ్ : ఆదివారము ఉదయము 11 గంటలకు
18 సహవాస భోజనము : ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు
19. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
20. హిందీ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
21. తమిళ్ మరియు ఇంగ్లీషు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
22. అభిప్రాయ సమయము : ఆదివారము రాత్రి 7 : 30 గంటలకు
23. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
24. హిందీ ప్రార్థన : బుధవారము సాయంకాలము 7 గంటలకు
25. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
26. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
27. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
28. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
29. పరివారకుల పునఃసమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 6:00 గంటలకు
30. తల్లిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
31. రాత్రి పార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
32. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
33. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
34. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
35. ఉద్యోగస్థుల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
36. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

### భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్మును ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాథ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## దేవునియందు నమ్మికయుంచువారిని ఆయన కృప ఆవరించును!

...యెహోవాయందు నమ్మికయుంచువానిని కృప ఆవరించుచున్నది. కీర్తనలు 32:10

అనేక అనుభవములు- మంచివి మరియు చెడ్డవి - నా బాల్యమునుండి నేను ఎదుర్కొన్నాను. ఈ సంఘటనలు నిరంతరము నాకు జ్ఞాపకము చేయుచున్నదేమనగా, సర్వశక్తుడైన దేవుడు నాతో ఉన్నాడు మరియు నా జీవితములో ఏదో ఒక గొప్ప విషయమును నెరవేర్చుటకు ఆయన సిద్ధపరచుచున్నాడు.

నేను దేవుని కొరకు చేయుచున్న సువార్త పనిలో సహకారము కొరకు నేను అనేకులను సమీపించాను, అయితే ఎవరు నాతో కలవడానికి ఇష్టపడలేదు. అయినప్పటికీ, దేవుని కృప నేను ముందుకు వెళ్లునట్లు నడిపించినది. యేసుక్రీస్తు గురించి నేను చాలినంత జ్ఞానమును కలిగియుండకపోయినప్పటికీ లేక పరిచర్యను గురించి అనుభవము లేకపోయినప్పటికీ, ఈ లోక భారములచేత క్రుంగిపోయిన ప్రజలకు సహాయము చేయుటకు లోతైన కోరికను నేను కలిగియుంటిని.

గొప్ప కష్టముతో, నేను సంగీత సాధనమైన అకార్డియన్‌ను కొనుక్కున్నాను, దాని వెల 750 రూపాయలు. ఆ సంగీత సాధనమును వాయించుట మరియు కొన్ని పాటలు పాడుట మాత్రమే నాకు తెలుసు, చెన్నైలోని సైదాపేటనందు ఇరుగుపొరుగువారైన పేదలను నేను దర్శించాను. ప్రాముఖ్యముగా, ఇదే స్థలములోనే మా ప్రధాన సంఘము మరియు కార్యాలయము నిలిచియున్నది! పగలు ప్రభుత్వ కార్యాలయములో పనిచేస్తు సైదాపేటనందు వీధులలో సువార్తను ప్రకటించేవాడను. నాతోటి పనివారు ఆశ్చర్యముగా నావైపు చూచి తరచుగా నేను ప్రకటించు సత్యమును వినుటకు ముందుకు వచ్చేవారు.

అత్యంత ఆశ్చర్యకరమైన విషయము ఏమనగా, నేను వీధులలో ప్రకటించుచున్నప్పుడు, వారి ఇండ్లలో పడుకొన్న రోగముతో ఉన్న ప్రజలు స్వస్థపరచబడ్డారు మరియు నాతో నిలుచుటకు బయటకు వచ్చారు. కొన్నిసార్లు, నా ప్రక్కన నిలిచి అలాగే వారు మూర్ఛిల్లిపోవుదురు, మరియు దీనిని చూచినవారు భయముతో వెల్లావెదురవుదురు. నేను కూడ ఆశ్చర్యమునకు గురియయ్యేవాడిని. వారు (మూర్ఛిల్లినవారు) ఏవిధముగా ఇరుకైన పరుసలలో చేపలవలె ఉండవలెనో నేను ఇప్పటికీ జ్ఞాపకము ఉంచుకొందును- ఏలయనగా నేను ఎటువంటి క్రమశిక్షణతో కూడిన శిక్షణను లేక అటువంటి పరిచర్యలో అనుభవము లేక ఉంటిని. మరియు నేను మాట్లాడక మౌనముగా నిలుస్తు ఉండేవాడిని, తరువాత ఏమి చేయాలో తెలియనివాడిని.

ఆ క్షణములలో, ప్రజలమీద నా చేతులు ఉంచునట్లు పరిశుద్ధాత్ముడు నన్ను నడిపించువాడు మరియు యథార్థమైన కనికరముతో వారికొరకు నేను ప్రార్థించేవాడిని. నేను లోబడి, ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రార్థన చేసేవాడిని, వారు స్వస్థపరచబడి సాతాను బంధకములనుండి విడుదల పొందేవారు. ఈ తొలి అనుభవములు నన్ను గొప్పగా బలపరచాయి మరియు దేవుని కొరకు నా ప్రేమను లోతులలోనికి తీసుకొనిపోయింది.

నేడు, అనేక సంవత్సరముల తరువాత, ఆ కాలములో స్వస్థతపొందిన ప్రజలు సంఘముగా కూడుకోవడానికి దేవుడు బలపరచాడు. వారిలో కొందరు పరిచర్యలో చురుకుగా కొనసాగుచున్నారు. తరువాత, అదే ప్రాంతములో పెద్ద క్రూసేడులను నిర్వహించుటకు ప్రభువు నన్ను బలపరచాడు, అక్కడ ఆయన గొప్ప కార్యములను చేశాడు. ఇప్పటికీ కూడ, అనేకులైన రోగులను లేక కుంటివారిని మరియు అంధకార సంబంధమైన అధికారముచేత బంధింపబడినవారిని విడిపించుటకు దేవుడు నిరంతరము నన్ను ఉపయోగించుకొనుచున్నాడు.

కొన్ని సంవత్సరముల క్రితము, దేవుడు అదేవిధమైన బహిరంగ సభలను చెన్నైకి సమీపమున ఉన్న కాంచీపురమునందు నిర్వహించుటకు నాకు సహాయము చేశాడు. ఆ ప్రదేశమంతట సువార్తను ప్రకటించుటకు ప్రభువు నన్ను బలపరచాడు. నేను ఒకప్పుడు పరిచర్య చేసిన చిన్న స్థలములను జ్ఞాపకము ఉంచుకొనునట్లు ఆయన చేసియున్నాడు, ప్రస్తుతమున విస్తారముగా సేవించుటకు దేవుడు నాకు అవకాశములను అనుగ్రహించాడు, ఆయన పరిశుద్ధ నామమునకు మహిమకలుగునుగాక!

*************

4వ పేజి తరువాయి భాగము

మరియు ఉత్తమమైనదానిని ఏర్పరచుకొనెను, అది ఆమెయొద్దనుండి తీసివేయబడదని ఆమెతో చెప్పెను లూకా 10:41-42.

మార్తా ప్రాధాన్యతలు సరియైనవికావు, ఫలితము ఆమె అలసిపోయినది. 2026వ సంవత్సరములో జ్ఞానముతో సరియైన ప్రాధాన్యతలను కలిగియుండుటకు ప్రభువు మాకు సహాయము చేయునుగాక, నిజముగా అవసరమైనదానిని ఎన్నుకొని శక్తిని కోల్పోవడమును నియంత్రించవలసినవారమై యున్నాము.

## 2. తప్పుడు గుర్తింపు!

మనము ఏమైయున్నామో మరియు ఏమి చేయాలో తెలియక తికమక పడుట వలన శక్తిని కోల్పోవుట అనేది చోటుచేసుకుంటుంది. పని మన విలువ అవుతుంది మరియు పరిచర్య మన పరిమాణము అవుతుంది. మనము మన షెడ్యూళ్లను నింపివేస్తాము, సఫలతను సాధించుకుంటాము మరియు కొన్నిసార్లు ఇతరులతో పోటీపడతాము. అయితే మన విలువ మనము నెరవేర్చిన కార్యములనుండి రాదు- అది క్రీస్తునుండి వస్తుంది.

మన గుర్తింపు ఆస్తి, స్థితి లేక లోక ప్రమాణములలో కనుగొనబడదు. మన గుర్తింపు క్రీస్తునందు మాత్రమే.

... కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును.(ఫిలిప్పీ...4:19).

పని ప్రాముఖ్యమైనది, అయితే దేవునితో మన సహవాసమును నిలిపివేసి పనిని చేయకూడదు. సంఘమును లేక క్రైస్తవ సహవాసమును ఎప్పటికిని నిర్లక్ష్యము చేయకుము.

మోషే కష్టమైన పనిని గురించిన పాఠమును నేర్చుకున్నాడు. నాయకత్వ దీనాంత్యవేళ అధికభార-మును భరించాడు, తాను ఒక్కడే భారమును భరించు-టకు ప్రయత్నించాడు-తరువాత తన మామయైన యిత్రో పనిని విభజించి బాధ్యతలను అప్పగించుమని సలహాను ఇచ్చాడు (నిర్గమకాండము 18). పని బాధ్యతను అప్ప-గించుట మరియు శిక్షణను ఇచ్చుట అనేవి చాలా ప్రాముఖ్యమైనవి. మనమే సమస్తమును చేయుటకు పిలువబడలేదు.

ప్రియమైన స్నేహితులారా, పరుగెత్తుటకు మనలను పిలిచిన పరుగుపందెములో దేవుడు మనకు కృపను అనుగ్రహిస్తాడు. మీరు అలసిపోయినట్లు భావిస్తే లేక అధిక భారమునకు గురియైనట్లయితే, నిన్ను నీవు ఈ విధముగా ప్రశ్నించుకొనుము. దేవుడు దీనిని చేయుమని నిజముగా చెప్పాడా? శక్తిని కోల్పోవటము అనేది తరచుగా దేవుడు మనము ఒంటరిగా భరించుటకు పిలువనిదానిని మనము చేయుటము ద్వారా.

## 3. తప్పుడు సమాజము లేక సంబంధము!

దేవుడు మనము ఎప్పుడు ఒంటరిగా జీవించాలని ఉద్దేశించలేదు. ఆదినుండి, సహవాస-ముకొరకు ఆయన మనలను రూపించాడు-ఆయనతో మరియు ఇతరులతో. ఎప్పుడైతే సంబంధము తెగిపోతుందో, అది మనలను చింతకు, నిరాశకు మరియు లోతైన ఉద్వేగపూరితమైన ఇబ్బందులకు నడిపిస్తుంది.

సరియైన వ్యక్తులనుండి సరియైన స్థలములో, సరియైన సమయములో సంబంధమును కోల్పోయి-నప్పుడు తరచుగా శక్తిని కోల్పోతాము.

లోతు సొదొమలో నివసించుటకు కోరుకొనెను ఎలయనగా ఆ ప్రదేశము నీళ్లుపారు దేశముగా మరియు సారవంతమైనదిగా కనిపించినది (ఆదికాండము 13:10). అయితే ఆ ప్రదేశములో దుష్టులు ఉన్నారు అన్న విషయమును గుర్తించుటలో విఫలమయ్యాడు (13వ వచనము). తప్పుడు సమాజమును అతడు ఎన్నుకోవటము ద్వారా ఎన్నో నష్టములకు అది నడిపించినది- నష్టము, గుండె పగులుట, మరియు సంబంధములు తెగిపోవుట.

ఒంటరిగా నడువవద్దు. మీ సంఘము కుటుంబముతో సంబంధము కలిగియుండుము. మీ విశ్వాసమును బలపరచు సంబంధములను నిర్మించు-కొనుము. దేవుని గురించి మాట్లాడుము-గాలి కబుర్లు కాదు.

శక్తిని కోల్పోవుట అనేది పాపమా?

శక్తిని కోల్పోయినట్లు భావించుట పాపము కాదు. ఏలీయా కూడ, గొప్ప విజయము తరువాత, భయపడి అలసిపోయి క్రింది విధముగా కేకవేశాడు.

ఇంతమట్టుకు చాలును ప్రభువా.... 1 రాజులు 19:4. దేవుడు ఏలీయాను శిక్షించలేదు- ఆయన అతనిని ఎదుర్కొని, పోషించి మరియు అలసట తీర్చుకోవడానికి అనుమతించాడు.

దేవుడు మనకు కూడ దీనినే నేడు సెలవిచ్చుచున్నాడు:

ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నాయొద్దకు రండి నేను మీకు విశ్రాంతిని కలుగజేతును. మత్తయి 11:28.

ఆయన పాదముల యొద్ద కూర్చొనుము. ఆయన సన్నిధిలో విశ్రాంతిని తీసుకొనుము. ఆయన మీ బలమును నూతన పరచును.

విశ్రాంతిని గురించిన దేవుని వాగ్దానము. ...నా సన్నిధి నీకు తోడుగా వచ్చును, నేను నీకు విశ్రాంతిని కలుగజేసెదను. నిర్గమ... 33:14.

యేసుక్రీస్తు నిజమైన విశ్రాంతిని వాగ్దానము చేశాడు. నా యొద్దకు రండి.... నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నది. మత్తయి 11:28, 30.

## పేతురు మనకు జ్ఞాపకము చేయుచున్నాడు!

మీ చింతయావత్తు ఆయనమీద వేయుడి ఎలయనగా ఆయన మిమ్మును గురించి లక్ష్యము చేయుచున్నాడు 1 పేతురు 5:7. వేయుము అనే మాటను నేను ఇష్టపడుదును, ఎలయనగా దాని అర్థము ఒకరిమీద వేయుట- దానిని నీకంగా నీవు మోయుటను నిలిపివేయుట. మరియు యేసుక్రీస్తు ప్రేమతో మనలను మరల ఆహ్వానిస్తున్నాడు.

నాతో కూడ రమ్ము మరియు ఏకాంత ప్రదేశమునకు వెళ్లి విశ్రాంతి తీసుకొనుము. మార్కు 6:31.

సమాధాన అధిపతియైన యేసుక్రీస్తు ఈ లోకములోనికి వచ్చాడు, మనకోసము సిలువమీద మరిణోయాడు మరియు మూడవ దినమున తిరిగి లేచబడ్డాడు ఈ కార్యములవలన మనము సమాధానము కలిగి ఆయన విశ్రాంతిని మనము అనుభవించగలము. ఆయనయందు ఈ రోజు ఎందుకు విశ్వాసము ఉంచకూడదు?

## ముగింపులో జ్ఞాపకము చేయునది!

యేసుయందు మనము ఎటువంటి స్నేహితుడిని కలిగియున్నాము
మన పాపములన్ని దీని మరియు బాధలను భరించుటకు
ప్రార్థనయందు ప్రతిదానిని సమర్పించుటకు
ఎటువంటి ధన్యతను మనము కలిగియున్నాము
అయ్యో, మనము ఎంత శాంతిని తరచుగా కోల్పోతాము
అయ్యో, మనము అవసరములేనిదానిని భరించుదుము
ఎలయనగా ప్రార్థనయందు దేవునికి సమస్తమును
మనము మోసుకోవట్టము!



...నా సన్నిధి నీకు తోడుగా వచ్చును, నేను నీకు విశ్రాంతిని కలుగజేసెదను. నిర్గమ... 33:14.

దేవుని సన్నిధి మీకు ముందుగా వెళ్లనివ్వు-మీకు విశ్రాంతిని ఇచ్చుటకు.

యేసునందు విశ్వాసముంచుము.

సమస్తమును దేవునికి తెలియజేయుము.

ఆయనతో మాట్లాడుము

ఆయన ఉచితముగా ఇచ్చు విశ్రాంతిని పొందుకొనుము.

***********

## గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

\- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

## OUR QR CODE:

ECHO OF HIS CALL

Scan to pay with any UPI app

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ అంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-   జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డల ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**
**on 6th MARCH, 2026**
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**